## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 67 గురువారం, జూన్ 6, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




## రాష్ట్రంలో నైరుతి విస్తరణ

### రాబోయే 7 రోజులు మోస్తరు వర్షాలు

హైదరాబాద్ జూన్ 5 : నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో బుధవా రం భారీ వర్షాలు కురిశాయని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని నారాయణపేట, ఏపీలోని నర్సాపూర్ నుంచి నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి వెళ్తుందని చెప్పారు. 3,4 రోజులలో కర్ణాటక, తెలంగాణ, కోస్తా లోని మరికొన్ని ప్రాంతాలలో ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా మారాయని తెలిపారు. రాబోయే 7 రోజులు రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి, మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**గ్రేటర్‌కు ఎల్లో అలర్ట్**

హైదరాబాద్‌లో బుధవారం ఒక్కసారిగా వాతావరణం మారి భారీ వర్షం పడింది. రాత్రి 8గంటల వరకు బేగంబజార్ ప్రాంతంలో అత్యధికంగా 8.55సెం.మీ వర్షపాతం నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ అధికారులు వెల్లడించారు. రాగల రెండు రోజుల్లో గ్రేటర్ లో మోస్తరు నుంచి భారీ వానలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీచేశారు. మరో వైపు పలుచోట్ల వాహనాలు నీట మునగడంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది.

# తెలంగాణలోనూ షిండే ప్రయోగం!



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుమానం
- ఉగాది పచ్చడిలా లోక్‌సభ ఫలితాలు
- మేం ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదు
- మల్కాజిగిరిలో ఓడినా కంటోన్మెంట్ గెలిచాం
- ఓటమికి నాదే బాధ్యత.. గెలుపునకు కూడా
- పార్టీ ఆదేశిస్తే బాబు ప్రమాణస్వీకారానికి వెళ్తా

హైదరాబాద్, జూన్ 5 : మహారాష్ట్రలో కుట్రతో శివసేనను, ఎన్సీపీని చీల్చి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశామని మోదీ భావించారని కానీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తిరస్కారానికి గురై మొహం చూపించలేని పరిస్థితి తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మహారాష్ట్రలో మాదిరిగా తెలంగాణలోనూ ప్రయోగం చేస్తారేమో చూడాలని వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఉగాది పచ్చడి మాదిరిగా కొంత తియ్యగా, కొంత పుల్లగా, కొంత చేదుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఫలితాలు అనుకూలంగా వచ్చినా, తాము ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదని చెప్పారు. మల్కాజిగిరి సిట్టింగ్ ఎంపీ స్థానం ఓడిపోయినా, అదే పరిధిలోని కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం గెలిచామని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ఓటమిపై స్పందిస్తూ.. తాను రాష్ట్రానికి ముఖ్యమంత్రినని, పీసీసీ అధ్యక్షుడినని, కాబట్టి రాష్ట్రంలో ఏ సీటు గెలిచినా, ఓడినా పూర్తి బాధ్యత తనదేనని స్పష్టంచేశారు. వంద రోజుల్లో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని, పార్లమెంట్ ఎన్నికలను వంద రోజుల పాలనకు రెఫరెండంగా భావిస్తామని చెప్పామని గుర్తుచేశారు. 2019లో కాంగ్రెస్ మూడు స్థానాల్లో గెలువగా ఈసారి ఎనిమిది సీట్లు గెలిచామని, కంటోన్మెంట్ ఉప ఎన్నిక ద్వారా అదనంగా మరో ఎమ్మెల్యే సీటు వచ్చిందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39.5% ఓట్లు రాగా.. లోక్‌సభ ఎన్నికల్లో 41% వచ్చాయని వివరించారు. సీట్లు, ఓట్ల శాతం పెరగడం ద్వారా కాంగ్రెస్ పాలనను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. ఏపీలో ఏర్పడే నూతన ప్రభుత్వంతో స్నేహపూర్వక వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకుంటామని స్పష్టంచేశారు. చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారానికి పిలిస్తే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. చంద్రబాబు ఇండియా కూటమి వైపు మొగ్గుచూపేలా తాను చొరవ తీసుకోవడంపై రాష్ట్ర పార్టీలో చర్చిస్తామని, ఒప్పుకుంటే రాహుల్‌గాంధీ ముందు ప్రతిపాదన పెడతామని వెల్లడించారు. ఏపీకి ప్రత్యేక హోదా హామీపై కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదని పేర్కొన్నారు.

**మోదీ మళ్లీ ప్రధాని కావొద్దు**

2014లో బీజేపీ మ్యానిఫెస్టోలో 10 మంది ఫొటోలు, 2019లో నలుగురైదుగురి ఫొటోలు, ఇప్పుడు ఒకే వ్యక్తి ఫొటో పెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఈ దఫా బీజేపీ బలం 303 సీట్ల నుంచి 240కి పడిపోయిందని వివరించారు. మోదీ గ్యారెంటీకి వారెంటీ చెల్లిపోయిందని, దేశ ప్రజలు మోదీని తిరసరించారని పేర్కొన్నారు. మోదీ ప్రధాని పదవికి రాజీనామా చేయాలని, ప్రజల తిరసరణకు గురైనందున మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదని డిమాండ్ చేశారు. ఒకవేళ మోదీ ప్రధాని పదవి చేపడితే విలువలతో కూడిన రాజకీయాలకు తిలోదకాలు ఇచ్చినట్టేనని స్పష్టంచేశారు. యూపీలోని అయోధ్య రామమందిరం ఉన్న ఫైజాబాద్ స్థానంలో బీజేపీ ఓడిపోయిందని, రాముడి పేరు మీద ఓట్లు అడగడాన్ని రాముడు కూడా క్షమించలేదని, బీజేపీ నాయకులకు దేవుడు గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు.



## గెలుపు, ఓటములు సహజం.. నంబర్స్ గేమ్ కొనసాగుతుంది: మోదీ

లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో కేంద్రంలో హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంది ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్. అయితే గత రెండు పర్యాయాల్లోనూ (2014, 2019) సొంతంగా మెజార్టీ సాధించిన కాషాయ పార్టీ.. ఈసారి మెజార్టీ(272) కంటే తక్కువ స్థానాలకే పరిమితమైంది. కేవలం 240 సీట్లను గెలుచుకున్న బీజేపీ.. ఎన్డీయే కూటమి మిత్రపక్షాల సాయంతో ముచ్చటగా మూడోసారి అధికారాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో బుధవారం మోదీ 2.0లో చివరి కేంద్ర కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమేనని అన్నారు. అయితే నంబర్స్ గేమ్ మాత్రం కొనసాగుతుందని పేర్కొన్నారు. 'గత పదేళ్లలో ఎన్నో మంచి పనులు చేశాం. అదే మంచిని ఇక ముందు కూడా కొనసాగిస్తాం. గెలుపు, ఓటములు రాజీకీయాల్లో భాగం నంబర్స్ గేమ్ కొనసాగుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్‌లోని మంత్రుల పనితనాన్ని మెచ్చుకున్నారు. పదేళ్లుగా ఎంతో కష్టపడి పనిచేసినందుకు, తమ విలువైన సేవలను అందించి ప్రభుత్వానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశం అనంతరం ప్రధాని పదవికి రాజీనామా సమర్పించేందుకు రాష్ట్రపతి భవన్‌కు మోదీ బయలుదేరారు. మోదీ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. అలాగే కొత్త ప్రభుత్వం కొలువు దీరేవరకు వరకు కొనసాగవలసిందిగా మోదీ, మంత్రిమండలిని కోరినట్లు రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారం మూడోసారి ప్రధానిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఎన్నికల్లో ఓడించడం వేరు... ఇక నువ్వు వద్దే వద్దు అని ఓటేయడం వేరు!: చంద్రబాబు

టీడీపీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు మంగళగిరిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, ముందుగా మీడియాకు స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ తర్వాత ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని ఛలోక్తి విసిరారు. ఈ ఐదేళ్ల పాటు బాధలు పడిన వారందరికీ ఈ ఎన్నికలతో విముక్తి కలిగిందని అన్నారు. ఇక తాము ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. "ముందు మీడియాకి, ఆ తర్వాత రాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదాలు, శిరసు వంచి నమస్కరిస్తున్నా. నా సుదీర్ఘ రాజకీయ యాత్రలో ఈ ఐదేళ్లు ఉన్న ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఒక రంగం అని కాదు, ఒక వ్యవస్థ అని కాదు... ప్రజాస్వామ్య వ్యవస్థలు, అన్ని రంగాలను ఎలా నిర్వీర్యం చేశారో చూశాం. మా లక్ష్యం ఒక్కటే... ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి. అందుకోసం ఎన్ని త్యాగాలైనా చేసి మళ్లీ భావితరాల భవిష్యత్ కోసం ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం. నేను చాలా ఎన్నికలు చూశాను. ఇవి పదో ఎన్నికలు. రాజకీయాల్లో ఒడిదుడుకులు ఉండడం సాధారణమైన విషయం. కానీ దేశం శాశ్వతం, ప్రజాస్వామ్యం శాశ్వతం, రాజకీయ పార్టీలు శాశ్వతం... అధికారం అశాశ్వతం. రాజకీయ పార్టీలు కూడా సక్రమంగా ఉంటే మళ్లీ ప్రజలు ఆదరిస్తారు, లేకపోతే రాజకీయ పార్టీలు కనుమరుగైపోతాయి, వ్యక్తులు కూడా కనుమరుగవుతారు. కానీ ఇంతటి చారిత్రక ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు. నా జీవితంలో చాలా ఎన్నికలు చూశాను... వాటిలో వేవ్ కనిపించేది, ఏదైనా పార్టీపై వ్యతిరేకత కనిపించేది... కానీ ఈ ఎన్నికలు చూస్తే... కసి కనిపించింది. ఎక్కడో అమెరికాలో



ఉన్న వ్యక్తులు కూడా ఐదు లక్షలు ఖర్చుపెట్టుకుని వచ్చారు... ఓటేయాలి, రాష్ట్రం నిలబడాలి, ప్రజలు గెలవాలి అనే ఆవేదనతో వచ్చారు. పొట్టకూటి కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్లిన వ్యక్తులు కూడా సొంత డబ్బులు పెట్టుకుని వచ్చి ఓటేశారు. భోజనం కూడా వెంట తెచ్చుకుని మరీ ఓటేశారు. వాళ్ల నిబద్ధతను ఏ విధంగా అభినందించాలో కూడా అర్థంకాని పరిస్థితి! అనేక ఎన్నికల్లో అనేక అనుభూతులు చూశాం కానీ... తెలుగుదేశం పార్టీ చరిత్రలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఎన్నిక ఇది. ఒక హిస్టారికల్ ఎన్నిక.

ఏపీలో ఇప్పుడు ఇలాంటి ఫలితాలు ఎందుకు వచ్చాయో ప్రత్యేకించి నేను కారణాలు చెప్పక్కర్లేదు. అనుభవించిన ప్రజలకు తెలుసు. ఎప్పుడైనా సరే ప్రజాస్వామ్యంలో మాట్లాడడం అనేది ఒక ప్రాథమిక హక్కు. ఆ మాట్లాడే హక్కునే కోల్పోవాల్సి వచ్చింది... అదే కాదు... బ్రతికే స్వేచ్ఛ, ఆస్తులను కలిగివుండే స్వేచ్ఛ... ఇవన్నీ కోల్పోయే పరిస్థితులు వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో మా మూడు పార్టీలు ఏ విధంగా కలిశాయో మా కంటే మీడియాకే ఎక్కువ తెలుసు. అప్పుడూ, ఇప్పుడూ మా ఆలోచన ఒక్కటే... ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి... అంతవరకు సాధించగలిగాం. ఈ ఎన్నికల్లో కూటమికి 55.38 శాతం ఓట్లు పడ్డాయి. ఇందులో టీడీపీకి 45.06 శాతం ఓట్లు వచ్చాయి. అదే సమయంలో, వైసీపీకి 39.37 శాతం ఓట్లు పడ్డాయి. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో చార్మినార్ నియోజకవర్గంలో 90 వేల దాకా అత్యధిక మెజారిటీ వచ్చేది. ఆ తర్వాత రెండో స్థానం కోసం కుప్పం, సిద్ధిపేట పోటీ పడేవి. అప్పుడు కూడా 70 వేలు, 80 వేల వద్ద ఆగిపోయేవాళ్లం. ప్రజలు ఇచ్చిన తీర్పు చూస్తే... అహంకారం, నియంతృత్వం, విచ్చలవిడితనం, నేనేమైనా చేస్తాను అనే ధోరణిని ప్రజలు క్షమించే పరిస్థితిలో లేరు... అదే ఈ రోజు నిరూపించారు. ఈ గుణపాఠం పాలకులకే కాదు... అవినీతి, అహంకారంతో ముందుకుపోయే ఎలాంటి విధ్వంసకారులకైనా ఇదే జరుగుతుంది అని ప్రజలు చాటి చెప్పారు. అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా.

ఇక, ఎన్డీయే సమావేశం కోసం ఇవాళ ఢిల్లీ వెళుతున్నానని, రాష్ట్రానికి వచ్చిన తర్వాత మళ్లీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి అనేక విషయాలు మాట్లాడతానని చంద్రబాబు చెప్పారు.



## అహంకారం తలకెక్కితే ఇలాగే జరుగుతుంది: నారా లోకేశ్

ఏపీ ఎన్నికల్లో చారిత్రాత్మక రీతిలో 135 ఎమ్మెల్యే స్థానాలు, 16 ఎంపీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడం తెలిసిందే. చాలాచోట్ల టీడీపీకి భారీ మెజారిటీలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేడు మంగళగిరిలో సమావేశమయ్యారు. అనేక సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి పోరాడారంటూ విజేతలను అభినందించారు. గెలిచామని కాకుండా, ఇకపై ప్రజల కోసమే పనిచేయాలని కర్తవ్య బోధ చేశారు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు ఒక గొప్ప బాధ్యతను తమకు అప్పగించారని, ప్రజలు ఏ నమ్మకంతో ఓటేశారో, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూసుకోవడమే టీడీపీ ప్రజాప్రతినిధుల తదుపరి లక్ష్యం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైసీపీపై వ్యాఖ్యలు చేశారు. అహంకారం తలకెక్కినట్టు ప్రవర్తించారు... 151 సీట్లు కాస్తా 11 అయ్యాయి అని విమర్శించారు. ఇక, తనపై చాలా పెద్ద బాధ్యతలే ఉన్నాయని నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి ఒకవైపు, తాను యువగళం పాదయాత్రలో గుర్తించిన సమస్యలు మరోవైపు... వీటన్నింటిని పరిష్కరించాల్సి ఉంది అని వివరించారు. నిన్న ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన మీడియా సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ, నూతన ప్రభుత్వంలో తన పాత్ర ఏమిటన్నది చంద్రబాబు నిర్ణయిస్తారని వెల్లడించారు.

## మల్లారెడ్డిపేట్. అభ్యున్నత ఉపాధ్యాయులు శ్రీ రాచర్ల వెంకన్న గారు. తెలంగాణ ఉద్యమకారులు




రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ జన సముద్రం ప్రతినిధి. జూన్5 చిరు నవ్వు, మంచి ఆలోచనలు, మంచి అల వాట్లు, మంచి గుణాలు, మంచి ప్రవర్తన, మంచి పనులు, మంచి సమతుల్య ఆరోగ్య ఆహారం, చేలిమే సహజ మైన నీళ్ళు, ఆక్సిజన్, మంచి నిద్ర, మంచి వ్యాయామం శరీరానికి, ఆరోగ్యాన్ని, మనసుకు, ఆనందాన్ని ఇస్తాయి....లిమీ తెలంగాణ జ%శీ%గ్ సైరన్.. తెలంగాణ ఉద్యమకారులు. రాచర్ల వెంకన్న ఉపాధ్యాయులు గారు. గత 20 సంవత్సరాల నుండి, వివిధ ట్రస్టుల ద్వారా, అనాధ పిల్లలను చేరిపించడం జరుగుతుంది, మరియు చదివించడం జరుగుతుంది, ప్రస్తుతానికి అతను చేస్తున్న సేవా భాగంలో. ట్రస్ట్. ద్వారా చదివిపించడం ద్వారా ఇప్పటికే, 20 30 మంది విద్యార్థులు జాబులు చేయడం జరుగుతుంది. వారికి మంచి భవిష్యత్తు కల్పించడం, మంచి జీవితాన్ని ఇవ్వడం జరిగింది, ఇతని సేవా హృదయానికి, కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుంది, ఇటువంటి మహనీయులు, మా విలేజ్లో జన్మించడం గర్వకారణం, స్వచ్ఛంద సేవ హృదయులు, ఒక మానవతవాది, చెప్పుకోవడం గౌరవ కారణం, స్వచ్ఛమైన హృదయం గల సభ్యులు, నలుగురు బాగుంటేనే సమాజం బాగుంటుంది, ఐక్యమత్యమే మహాబలం అన్న నినాదం, నలుగురి శ్రేయస్సు కోరేవారు, నలుగురి ముందుకు, తీసుకువెళ్లి సభావం కలవారు, అందరు బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుంది పుట్టినప్పుడు ఏమి, తీసుకురాలేము వెళ్లేటప్పుడు ఏమి తీసుకుపోలేదు, మల్లారెడ్డిపేట్ విలేజ్, డెవలప్మెంట్ కోరుకుంటున్నా, అభ్యున్నత స్వభావం కలవారు,తన ఉద్యమ స్ఫూర్తిని, కొనసాగించే దిశగా, మేము.ముందుకు ..వెళుతున్నము, తోటి. ఉపాధ్యాయుల సహకారం అందకున్న, తన వంతు బాధ్యతగా డెవలప్మెంట్ కొరకు, వెనుకంజ. వేయకుండా, నలుగురికి మోటివేషన్ చేస్తూ, నేనున్నానుమీకు, .మీరు భయపడకండి, నేను ఉన్నంత వరకు, మిమ్మల్ని ఎవరు ఏం, చేయలేరు, ధైర్యాన్ని.నింపుతూ ముందుకు తీసుకెళుతున్న, రాచర్ల వెంకన్న గారు , మల్లారెడ్డి పేట్ విలేజ్, ఒక ఆదర్శ గ్రామంగా, భవిష్యత్ తరాలకు ఒక మంచి విలేజ్ అందించడానికి, తన యొక్క కృషిని అందజేయడం జరుగుతుంది, ముందుకు వెళ్లడానికి ఒక వెన్నుముకలాగా, నాలుగు స్తంభాలుగా, సపోర్ట్ చేస్తున్న రాచర్ల వెంకన్న గారికి, మా యొక్క హృదయ పూర్వక నమస్కారాలు, మీ సహకారం ఉన్నందువలన, ధైర్యం కొద్ది ముదుకు.వెళ్లడం, జరుగుతుంది, ఎంతోమంది వచ్చారు ఎంతమంది వెళ్లారు, కానీ మీరు నేను ఉన్నానని, ముందుకు.వెళ్ళండి.భయపడకండి, ధైర్ణాన్నిస్తూ ఊరులో పుట్టిన దానికి, మన వంతు కృషి చేద్దామని, ఒక ఆశాజ్యోతి దీపమై, ముందుకు.నడిపిస్తున్న రాచర్ల వెంకన్న గారికి ధన్యవాదాలు, మీ యొక్క సహోదరులు.తోటి ఉపాధ్యాయులు మీకు మరియు మాకు అనగా విలేజ్, సభ్యులకు సహకార అందిస్తే, బాగుంటదని, ఒక ఆదర్శ గ్రామం దిశగా ముందుకు, తీసుకెళ్లడానికి, ముందుకు రావలసిందిగా, కోరడం జరుగుతుంది, మ జ్ఞానములో.మేము. చిన్నవారిమీ. మన హనుమాన్ టెంపుల్. డెవలప్మెంట్లో. పూజా కార్యక్రమంలో నిత్య పూజ దర్శనాలు. నిర్వహించే.దిశగా. నిత్యము కొలిచే పూజా, కార్యక్రమంలో. కొనసాగించేలా, భక్తులు రాకపోకలు, పెరగడానికి. మన యొక్క అద్భుతమైన దేవాలయాన్ని, దర్శనీయ ప్రదేశముగా. ముందుకు, తీసుకెళ్లడానికి. తోటీ ఉపాధ్యాయులు సంఘ సభ్యులు సహకారాలు అందించాలని, కోరడం జరుగుతుంది, మన స్కూలు మనబడి. మన ఊరులో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడానికి, ట్రైనింగ్ ప్రోగ్రాములు మోటివేషన్ ప్రోగ్రామ్లు,. యూత్ కు, అందెయవలసిందిగా కోరడం జరుగుతుంది, కోచింగ్. టీచింగ్. జాబుకు ట్రైనింగ్ కు శిక్షణ శిబిరాలు. మన యొక్క, గ్రంధాలయం ద్వారా. పుస్తకాలు అందజేయడం, మీకు వీలైనంతవరకు. ట్రైనింగ్.క్లాసులు, నిర్వహించడం, కార్యక్రమంలు నిర్వహించగలరని, కోరుచున్నాము, వృద్ధులకు మరియు విలేజ్ ప్రజలకు. వైద్య సహకారాలు, అందించడానికి. హెల్త్ క్యాంపులు, నిర్వహించడం, మల్లారెడ్డిపేట్ ఉపాధ్యాయ సంఘం ద్వారా, డెవలప్మెంట్ కు సహకరించగలరని, కోరుచున్నాము. మీ ఆలోచన విధానం. మీ ఉద్యమం, విధానం. నలుగురు బాగుంటేనే భవిష్యత్తు బాగుంటది. మీ యొక్క నినాదం. మల్లారెడ్డిపేట విలేజ్. సర్పంచ్ మరియు ఎన్నికల్లో ఒక మంచి క్యాండిడేట్ నిలబెట్టి. గెలిపించగలరు. విలేజ్ భవిష్యత్తు కోరుకునే. వారికి అవకాశం ఇవ్వాల్సిందిగా, ముందుకు తీసుకు,రావాల్సిందిగా కోరడం, జరుగుతుంది,ఇది కూడా మల్లారెడ్డిపేట విలేజ్ డెవలప్మెంట్ లో ఒక భాగము, అర్హులు ఉంటేనే. విలేజ్ బాగుపడుతుంది, మా యొక్క చిన్ని సమాచారం, ఉద్యమ స్ఫూర్తితో,. మేము ముందుకు వెళ్తాము, జై మల్లారెడ్డిపేట. జై రాచర్ల వెంకన్న కుర్ల devaraju. H. R. C ఇండియా భీముని మల్లారెడ్డి పెట్

## ప్రమాదం జరిగితే తప్ప సరి చెయ్యని అధికారులు



సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండల్ జనసముద్రం ప్రతినిధి :- కథనం జూన్ 05. ఝరసంగం మండలం పరిధిలో కప్పాడ్ గ్రామంలో పొలాల మధ్యలో ఏర్పాటు చేసిన త్రీ ఫేస్ విద్యుత్ స్తంభం వంగిపోయింది, మరో మూడు స్తంభాలు కూడా వంగి ప్రమాదాన్ని తలపిస్తున్నాయి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు స్తంభాలు ఎప్పుడూ కూలుతాయో తెలియని పరిస్థితి ఉంది రైతులకు అందే విధంగా వైరు వేలాడుతున్నాయి, ఈ విషయంపై సంబంధిత విద్యుత్ ఏఈకి సంవత్సరం నుంచి విన్నవించుకుంటున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు, సంబంధిత అధికారులు స్పందించి స్తంభాలను సరిచేయాలని రైతులు హపోతున్నారు.



## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు



జన సముద్రం న్యూస్ జూన్ 5మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలోని మన గ్రోమోర్ సెంటర్ మరియు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం 1 లో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు విత్తన షాపుల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగినది. ఈ విత్తన షాపులలో జిల్లా వ్యవసాయ అధికారి గారు ధరల పట్టిక, స్టాక్ బోర్డ్, ఇన్వైస్ బిల్స్ , క్యాష్ బిల్ ,ఫార్మర్ డీటెయిల్స్ రిజిస్టర్ మరియు గోదాము తనిఖీలు నిర్వహించడం జరిగినది, షాపులలో అన్ అధర్ విత్తనం గాని లేదా నకిలీ విత్తనం గాని అమ్మినట్లయితే కఠినమైన చర్యలు తీసుకోబడును, డీలర్లు హ్యాండ్ టు హ్యాండ్ సేల్స్ చేయకూడదు . గ్రామాల్లో మొబైల్ ద్వారా అమ్మడం గాని జరుపకూడదు. విత్తన షాప్ డీలర్ల అందరూ సీడ్ యాక్ట్ ప్రకారం లోబడి నిబంధనలు పాటించవలెను. లేనియెడల సీడ్ యాక్ట్ ప్రకారం గా చర్య తీసుకోబడును. జిల్లా వ్యవసాయ అధికారి గారితో పాటు మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ గారు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి జి సురేష్ పాల్గొనడం జరిగింది

## పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ చాంపియన్ అవార్డును కైవసం చేసుకున్న లక్షెట్టిపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల




జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్: జూన్ 05: తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ )నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2024 గ్రీన్ ఛాంపియన్ అవార్డు ను లక్షెట్టిపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైవసం చేసుకుంది.రాష్ట్ర స్థాయిలోని కళాశాలల విభాగంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట్ గ్రీన్ ఛాంపియన్ అవార్డ్ 2024 -ప్రథమ బహుమతిని గెలుచుకుంది .ఈ అవార్డును బుధవారం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పర్యావరణ అటవీ శాస్త్ర సాంకేతిక రంగాల ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణి ప్రసాద్, మెంబర్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ గార్ల చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా హైదరాబాద్ లో అందుకున్నారు. కళాశాలలో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిరంతరం కొనసాగుతున్న మొక్కల పెంపకం, నీటి వనరుల పొదుపు,విద్యుత్ పొదుపు, ప్లాస్టిక్ రహిత కళాశాల ప్రాంగణము, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి కళాశాలలో ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా పేర్కొన్నారు. విద్యార్థులకు లక్షెట్టిపేట మున్సిపాలిటీ నందు పర్యావరణ పరిరక్షణపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు, 'క్లీన్ గోదావరి - సేవ్ గోదావరి' కార్యక్రమానికి లభించిన గుర్తింపుగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుంచి ప్రముఖ సీనియర్ సామాజికవేత్త డాక్టర్ ప్రసన్న కుమార్ పర్యవేక్షించి, ప్రశంసించి పర్యావరణ సంబంధిత కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాల్సిందిగా ప్రిన్సిపాల్ కు సూచించారు. రాబోయే రోజుల్లో పర్యావరణ హితమైన మరిన్ని కార్యక్రమాలు కళాశాలలో నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కళాశాలకు ఈ అవార్డు రావడం పట్ల అధ్యాపక ,అధ్యాపకేతర బృందం విద్యార్థుల సహకారానికి ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా వెంట అధ్యాపకులు డాక్టర్ హరీష్, మహేష్ తదితరులు ఉన్నారు.

## పచ్చని చెట్లని పెంచుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి జూన్ 05 జనసముద్రం న్యూస్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించే సంస్కృతి మనది మానవునికి ప్రకృతియే ప్రథమ గురువు చరాచర సృష్టియే ప్రకృతి తల్లి, తండ్రి, గురువు దైవాలుగా పూజించే సంస్కృతి మనది వారి ఆగ్రహానికి గురి అయితే మనుగడకు భవిష్యత్తుకు ఆటంకాలు తెచ్చి పెట్టుకున్నట్టే అని అన్నారు. ముఖ్యంగా పారిశ్రామీకరణ వలన వ్యర్థ పదార్థాల విడుదల ప్లాస్టిక్ తయారీ అధికమౌతుంది ఇకనుండి అయిన ప్లాస్టిక్ వాడకాన్ని మనం తగ్గించినట్లయితే పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ సేవాసమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, సీనియర్ నాయకులు లింగారెడ్డి, రమేష్, ప్రభాకర్ రెడ్డి, శివ బాలరాజ్, వినయ్ పాల్గొన్నారు.

## జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కర్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపినా కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గైని భారతి



జమ సముద్రం న్యూస్ సదా శివ నగర్ కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ షెట్కర్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గైని భారతి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గైని భారతి మాట్లాడుతూ జుక్కల్ బాన్సువాడ కామారెడ్డి జహీరాబాద్ ఎల్లారెడ్డి ఆందోల్ నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మన జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ గెలుపు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గైని భారతి







## ఎంపీ చామలను సన్మానించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి రెండు లక్షల ఇరవై రెండు వేల పై చిలుకు ఓట్ల అఖండ మెజారిటీతో భువనగిరి ఎంపి గా ఎన్నికైన చామల కిరణ్ కుమార్ రెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చాన్ని ఇచ్చినా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,యదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ బీబీనగర్ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి,నారగోని మహేశ్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ టీం,కాసుల రఘునందన్ గౌడ్,ఎండీ మోయిన్,తుమ్మల నరసింహ రెడ్డి,కాసుల అజయ్ కుమార్ గౌడ్ తదితరులు.



## గెలుపు ఓటములు సహజం:బూర నర్సయ్య గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు.తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన పార్టీ శ్రేణులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.జీవితంలో పనిచేసుకుంటూ పోవడమే కానీ ఫలితాన్ని ఆశించకూడదన్నారు.గత ఎంపీ ఎన్నికల్లో కంటే ఈసారి బిజెపికి భారీగా ఓట్లు పెరిగాయన్నారు.

## విజయనగరం జిల్లా నెల్లిమర్ల శాసన సభ్యురాలిగా ఎన్నికైన బ్రాహ్మణ సోదరీమణి మాధవి గారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం



జన సముద్రం జూన్ 5 బ్యూరో చీఫ్ విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం నుండి జనసేన శాసన సభ్యురాలిగా 39వేల 829 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన బ్రాహ్మణ మహిళా సోదరీమణి మాధవి గారికి అభివందన పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్న ట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ రాష్ట్ర కార్యదర్శి బి. రామాచార్యులు తెలియ చేసారు .బ్రాహ్మణ మహిళలకు ఎమ్మెల్యే గా పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చిన జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. బ్రాహ్మణ సమాజానికి చెందిన మాధవి గారికి ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గంలో స్థానం కల్పించి బ్రాహ్మణ సమాజం పట్ల తనకున్న అభిమానాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ మరొకసారి వ్యక్తం చేయాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం శ్రీ చంద్రబాబుకు శ్రీ పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు.





## ఎమ్మెల్యే కుంభంకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-భువనగిరి పార్లమెంట్ ఎంపి గా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర వహించిన భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వారి స్వగృహం నందు కలిసి పుష్పగుచ్చాన్ని అందించి మరియు పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,యదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ %ఙ% శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్,బీబీనగర్ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అద్యక్షులు సురకంటి సత్తి రెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,నారగోని మహేశ్ గౌడ్,తుపల్లి కొండల్ రెడ్డి,బద్దం వాసుదేవ రెడ్డి,పింగల్ అన్న సేవాదల్ టీం కాసుల రఘునందన్ గౌడ్,ఎండీ మోయిన్,తుమ్మల నరసింహ రెడ్డి,కాసుల అజయ్ కుమార్ గౌడ్,సోమ శివ తదితరులు.




## ఆర్.బి.ఐ. నుండి 2000 కోట్ల అప్పు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం

జనసముద్రం జమ్మికుంట టౌన్ న్యూస్ ప్రతినిధి: 5 జూన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో రూ:2000 కోట్ల రుణం భారతీయ రిజర్వు బ్యాంకులో నుండి తీసుకుంది.మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బి.ఐ) నిర్వహించిన ఈ-వేలం ద్వారా ఈ రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది.ఈ రుణానికి 16 ఏళ్ల కాల పరిమితి, 7.44 శాతం వార్షిక వడ్డీతో రూ:1000 కోట్లు, 19 ఏళ్ల కాలపరిమితి,7.43 శాతం వార్షిక వడ్డీతో రూ:1000 కోట్ల రుణాన్ని తీసుకుంది.తెలంగాణ రాష్ట్రంతో కలిసి దేశంలోని 11 రాష్ట్రాలు రూ:19,500 కోట్ల మేర అప్పులు తీసుకున్నాయి.

# ఎస్ఎస్సి ఇంటర్‌లో ఫస్ట్ జీపీఏ సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం





జనసముద్రం న్యూస్5జూన్2024 మహబూబాబాద్ జిల్లా గంగారం మండల నూతన గ్రాడ్యుయేట్ కమిటీ ఆధ్వర్యంలో లో విద్యార్థులకు ఘనం గా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది గంగారం గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి జెజ్జరి అంజలి 9.2 జీపీఎ సాధించి మండల టాపర్ గా నిలిచిన ఈ విద్యార్థి కి గంగారం గ్రామ నికి చెందిన గ్రాడ్యుయేట్ కమిటీ వారు ఘనంగా శాలువ కప్పి సన్మానించి 1000 రూపాయల నగదు బహుమతి డైరి ని జెజ్జరి శివకృష్ణ అందించారు శివకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాగే భాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల అలాగే గ్రామ నికి గొప్ప పేరు తీసుకురావాలని చూచించారు అలాగే ఇంటర్ బైపిసి లో 925 మార్క్స్ సాధించిన చింత ఐశ్వర్య గంగారం కేజీబీవీ విద్యార్థి కి మొల్క%శీ% వీరాస్వామి శాలువ కప్పి 1000 రూపాయల నగదు బహుమతి డైరీ నీ అందించారు వారు మాట్లాడుతూ చదువే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని సమాజం లో ఉన్నత వారీగా నిలుపుతుందని పేద విద్యార్థులకు మా వంతు సహకారం ఇలాగే అందిస్తామని చెప్పారు ఈ కార్యక్రమం లో గ్రాడ్యుయేట్ కమిటీ గౌరవ అధ్యక్షులు మోల్కాం వీరాస్వామి ఉపాధ్యక్షులు చుంచ సుధారాణి ముడిగా వీరాస్వామి ప్రధాన కార్యదర్శి చుంచ రంజిత్ కుమార్ కార్యదర్శులు కృష్ణమూర్తి ఆనందు ప్రకాష్ లక్మయ్య కృష్ణ సమ్మయ్య చుంచ నాగేశ్వర్రావు సమాచార కమిటీబీ మెంతినీ సురేష్ ఎదల్లపల్లి శంకర్ సలహాదారులుబీపెనుకా రామయ్య జెజ్జరి శివకృష్ణ వెంకటేశ్వర్లు గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ బుర్కవెంకటయ్య మాజీసర్పంచులు చింత బక్కయ్య సమ్మయ్య వసంత రవి శ్రీకల నరసింగరావు ఇంక తదితరులు పాల్గొన్నారు

# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 5 పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా సమన్వయకర్త సోమ విష్ణువర్ధన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత రోజురోజుకు ఓజోన్ పొర పలుచని రూపం దాల్చి రానున్న రోజుల్లో డైరెక్టర్ సూర్యకిరణాలు భూమిపై పడి ప్రస్తుతం ఉన్నటువంటి ఎండలకు రెండు రేట్లు పెరిగే అవకాశం ఉండి మానవాళి మనుగడకే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరి బాధ్యతగా ఒక్కొక్క ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు ఉంటే కనీసం అన్ని మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. నాటిన మొక్కలన సంరక్షించాలని అందుకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలని కోరారు.అదే ఉద్దేశంతో ఈరోజు ఎన్టీఆర్ స్టేడియంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అయితే కార్యక్రమానికి ముఖ్య సలహాదారులు మైసా శ్రీనివాసు, కోశాధికారి పట్టాభి లక్ష్మయ్య, హట్యా నాయక్ ,మాందాటి మధుసూదన్ ,పులి దామోదర్, ఓలం విద్యాసాగర్,ఏనుగు మహేందర్ రెడ్డి. వెంకన్న కోడెము శ్రీనివాసు, నేరెళ్ళ ఉమేష్, కుర్ర మహేష్, మహమ్మద్ అలీ, డోలి వెంకటేశ్వర్లు, సజ్జ న0వెంకటేశ్వర్లు, యాకయ్య, పిల్లి రాధాకృష్ణ ,ఆవునూర్ రవి, శ్రీరంగం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ దినోత్సవానికి బాసటగా నిలిచారు.





## విస్తరిస్తున్న రుతుపవనాలు. ఉదయం ఉక్కపోత. సాయంత్రం వేళల్లో ఉరుములు, ఈదురు గాలులు.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 5 జూన్తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు, వర్షాలు కురిసే అవకాశాలు మెండుగా ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది.ఉమ్మడి కరీంనగర్ (కరీంనగర్, జగిత్యాల,సిరిసిల్ల,పెద్దపల్లి) ప్రాంతాలలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ నుండి హెచ్చరికలు జారీ అయ్యాయి.ఉపరితల గాలులు వాయువ్యదిషగా వీచే అవకాశం ఉంది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఉదయం పూట ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కపోతతో జనాలు అతలాకుతంలో ఉంటున్నారు.బయటకి రాలేని పరిస్థితి నెలకొంది.సాయంత్రం అయ్యేసరికి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన పరిస్థితి నెలకొంది.ఆయా జిల్లాలోని ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, తగువిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేక వాతావరణ బులిటెన్ సూచనలు చేసింది.



## రేపు ఉదయం ఖానాపూర్ ఎమ్మెల్యే ఫోన్ ఇన్ కార్యక్రమం

ఖానాపూర్ జన సముద్రం న్యూస్ జూన్ 5 ఖానాపూర్ నియోజకవర్గ గ్రామాల సమస్యలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేపు ఉదయం ఏడు గంటల 30 నిమిషాల నుండి 8:30 వరకు ఫోన్ ఇన్ కార్యక్రమం చేపడుతున్నట్టు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు గ్రామాల్లో ఏర్పడిన సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకురా వచ్చే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు. 8790157229 నంబర్ కు ఫోన్ చేసి నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు




## ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

జనసముద్రం న్యూస్ 5జూన్ 2024 మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రం లో ఈ రోజు ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర సదస్సును ఆదివాసీ నాయకులు విద్యార్థులు మేదవులు ఈ 9 జూన్ నా అందరూ కూడా తప్పకుండా సదస్సు లో పాల్గొని విజయవంతం చేయాలని ముక్తే సత్యం ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ అన్నారు సత్యం మాట్లాడుతూ ఆదివాసుల లో ఇంక చైతన్యం రావాలని మన హక్కులకు పోరాడాలని ఆదివాసీ ప్రాంతాల్లోని సహజ వనరుల ను శ్రమశక్తిని నిలువునా దోచుకుంటూ వారిని తమ మాతృ భూమి లోనే పాలక వర్గాలు వలసవాదులుగా మార్చి వేస్తున్నారని విక్రయ సరుకుల ఉత్పత్తి కి అవసరమైన ఖనిజ సంపద చౌక కూలీలు అడవిలోనే ఉండడం తో దేశ విదేవి కార్పొరేట్ కంపెనీలు పోటీపడుతున్నాయనీ అన్నారు ఇంకా ఆదివాసీల అన్ని రంగాల లో ముందు ఉండాలని హితవు పలికారు ఈ కార్యక్రమం లో పుణెం భిక్షం మాజీ జడ్పీటీసీ బయ్యారం ఆదివాసీ నాయకులు పేనుక భారత్ ఆదివాసీ నాయకులు బుర్కువెంకటయ్య గంగారం ఆదివాసీ నాయకులు ఇంక తదితరులు పాల్గొన్నారు. ఎండ్

## విదేశీయాత్రను ముగించుకొని వస్తున్న రవీందర్ రెడ్డి కి స్వాగతం పలికిన మైనార్టీ సేల్స్ అధ్యక్షుడు



జన సముద్రం న్యూస్ బీర్కూర్ బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి తన విదేశీ పర్యటనను ముగించుకొని వస్తున్న సందర్భంగా మిర్జాపూర్ గ్రామ మైనార్టీ సేల్స్ అధ్యక్షుడు షేక్ సలీం కృతజ్ఞతలు తెలిపారు



## భువనగిరి మున్సిపాలిటీ రాయగిరిలో రోడ్డు ప్రమాదం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 5 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీ రాయగిరిలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.పెద్ద కందుకూరు నుండి భువనగిరి వైపు వస్తున్న ఆటోను ఓ పాల వ్యాను ఎదురుగా ఢీకొట్టింది.ఆటోలో ప్రయాణిస్తున్న క్షతగాత్రులు నరసింహ,ప్రమీల,నవ్య,మున్నాలను 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించారు.వ్యాన్ వేరొక వాహనాన్ని ఓవర్ టాక్ చేస్తుండగా ఆటోను ఢీ కొట్టినట్టు స్థానికులు తెలిపారు.



## బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించిన పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలంగాణ ఉద్యమకారుడు కమ్మగాని కృష్ణమూర్తి శాంతన్ రామరాజు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 5 భారీ మెజరిటీతో గెలిసిన మానుకోట కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుల బలరాం నాయక్ నీ కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు కమ్మగాని కృష్ణమూర్తి మానుకోట పట్టణం లోని బలరాం నాయక్ నివాసం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు కమ్మగాని కృష్ణమూర్తి కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మానుకోట పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లో కీలక పాత్ర పోషించారు అని అన్నారు

## ఊరికి సేవా చేయాలా లేక ఊరి వేసుకొని చావాల:వంగ శ్రీనివాస్

**-గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**-సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్**



యాదాద్రి భువనగిరి జిల్లా ( జూన్.05)జనసముద్రం న్యూస్ ఆత్మకూరు మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మాకు తెలిసిన మేము నేర్చుకున్న వైద్య సేవలు అందిస్తూ గ్రామ ప్రజలకు మా వంతు వైద్య సేవలు అందిస్తున్న తరుణంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నుంచి ప్రత్యేక బృందం గ్రామీణ వైద్యులను తనిఖీల పేరిట నకిలీ వైద్యులు అని ముద్ర వేసి కేసులు పెడుతున్న పరిస్థితి నేడు రాష్ట్రం మొత్తం జరుగుతున్న విషయం.ఈ దాడులను మా మండల గ్రామీణ వైద్యుల సంఘం తరుపున ఖండిస్తున్న అని అన్నారు.మేము ఊరిలో ఉండి వైద్య సేవలు అందించాల లేక మా భార్య పిల్లలతో కలిసి ఉరి వేసుకోవాల అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు దామోదర రాజనర్సింహ,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసన సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామీణ వైద్యులపై జరుగుతున్న తనిఖీలు వెంటనే బంద్ చేయాలని,గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అండగా వుండాలని విజ్ఞప్తి చేశారు.మా సమస్యలపై స్పందించి వెంటనే గ్రామీణ వైద్యులపై దాడులను ఆపే విదంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని లేని పక్షంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హెచ్చరించారు .



## టీజీపీ ఎస్ సి గ్రూప్ - 1 ప్రిలిమినరీ పరీక్షకు బయోమెట్రిక్ పై శిక్షణా కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 5 జూన్ 9 న నిర్వహించనున్న టి జి పి ఎస్ సి గ్రూప్ %×% ప్రిలిమినరీ పరీక్షకు బుదవారం పట్టణంలోని ఎన్.ఆర్.ఆర్. గవర్నేమేంట్ కళాశాల నందు చీఫ్ సూపరింటెన్డెంట్లు మరియు బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 12 సెంటర్లకు సంబందించిన చీఫ్ సూపరింటెన్డెంట్లు 34 మంది బయోమెట్రిక్ ఇన్విజిలెటర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా రీజనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస రావు పి.పి.టి ద్వారా సీటింగ్ ప్లాన్,విధులు,టైమింగ్ వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్.పి.చెన్నయ్య బయోమెట్రిక్ ప్రాముఖ్యత, బయోమెట్రిక్ హాజరు ఏవిధంగా తీసుకోవాలి తగిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బయోమెట్రిక్ అధికారులు సి.ఐ.సత్యనారాయణ, ఎస్.ఐ దిలీప్ పాల్గొన్నారు.



## విద్యుత్ఘాతంతో వాటర్ ఫిల్టర్ మెకానిక్ మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో విద్యుత్ఘాతానికి గురై వాటర్ ఫిల్టర్ మెకానిక్ మృతి చెందాడు.పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం పోతాయిపల్లికి చెందిన నల్ల వెంకటేష్ (32 )స్వర్ణగిరి లో వాటర్ ఫిల్టర్ మరమ్మత్తులు చేస్తుండగా షాక్ కు గురై మృతి చెందాడు.మృతుడి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని చేస్తున్నారు.



## మహబూబాబాద్ తన క్యాంప్ కార్యాలయంలోలపాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న భారాసబిజిల్లాబిఅధ్యక్షులు మాలోత్‌బికవితమ్మ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 5 ఈ సందర్భంగా కవితమ్మ మాట్లాడుతూ గత 45 రోజులుగా పార్లమెంట్ ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పోరాటమన్నది కొత్తకాదు..గెలిస్తే పొంగిపోయేది లేదు.., ఓడిపోతే కృంగిపోయేది లేదు కారు గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ శిరస్సువంచి వందనం. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేదాకా..., ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం..! నిలదీస్తాం..!! ప్రజల పక్షాన నిలిచి కలబడుతాం నా ప్రయాణంలో నాతో కలిసి వచ్చిన అభిమానులకు ,కార్యకర్తలకు కష్ట నష్టాల్లో అందుబాటులో ఉంటానని అన్నారుకార్యక్రమంలోఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్ ,రవీందర్ రావు జడ్పీ ఛైర్పర్సన్ అంగోత్ బిందు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## నైతిక విజయం కాంగ్రెస్ దే.. నీలం మధు

జనసముద్రం న్యూస్, జూన్ 5, (మెదక్)మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన నైతిక విజయం కాంగ్రెస్ దే నని ఆ పార్టీ అభ్యర్థి నీలం మధు అన్నారు బిజెపి బి ఆర్ ఎస్ పార్టీల చీకటి ఒప్పందంలో భాగంగా ఒక్కటై బీసీ బిడ్డను ఓడించడానికి కుట్ర చేశాయని ఆరోపించారు రెండు పార్టీలు అంతర్గతంగా ఒప్పందంతో బిజెపి అభ్యర్థిని గెలిపించారన్నారు కాంగ్రెస్ బీసీ బిడ్డకు అవకాశం కల్పిస్తే ఓరువలేక కుట్రలు పన్నాయని అన్నారు



## ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే అభిమానులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.గంగాధర క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో 30 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. శుభమస్తు ఫంక్షన్ హాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు భోజనం ఏర్పాటు చేశారు. క్యాంపు కార్యాలయంతో పాటు చొప్పదండి నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పల్లి సత్యం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా బొకేలు శాలువాలు తీసుకురావద్దని ఎమ్మెల్యే సూచన మేరకు నాయకులు కార్యకర్తలు నోట్ బుక్స్, పెన్నులు తీసుకువచ్చి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేస్తామని తెలిపారు. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు.



## ఎంపీగా భారీ మెజార్టీతో గెలిచిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అభినందించారు.అనంతరం పార్లమెంట్ ఎన్నికల భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్త శిరీష్ రెడ్డి,భువనగిరి పార్లమెంటుకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# సాయి బాబా గుడిలో 17వ వార్షికోత్సవ వేడుకలకు భారీ ఎత్తున ఏర్పాట్లు





చింతపల్లి. జూన్ 5 జన సముద్రం న్యూస్ కోరిన కోరికలు తీర్చే దైవంగా కొంగు బంగారమై నల్లగొండ జిల్లాలోనే మరో శిరిడి సాయిబాబా మందిరంగా సువిశాల మైన ప్రదేశంలో విరాజిల్లుతున్న ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకలకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రంలో గత 17 సంవత్సరాల క్రితం బాబా మందిరాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం జూన్ మాసంలో బాబా సన్నిధిలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా జూన్ 7శుక్రవారం,జూన్ 8 శనివారం, జూన్ 9 ఆదివారం మూడు రోజులు వేలాది మంది భక్తుల నడుమ అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా పలు దైవ కార్యక్రమాలతో సాయిబాబా 17వ ( సప్తదశమ ) వార్షికోత్సవం వేడుకలను నిర్వహించేందుకు సర్వం సన్నద్ధం చేస్తున్నామన్నారు. ఈ దేవాలయం హైదరాబాద్ – నాగార్జునసాగర్ రహదారి వెంట చింతపల్లి మండల కేంద్రంలో కొలువుదీరి ప్రతినిత్యం భక్తులకు దర్శనం ఇవ్వడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ దేవాలయం దాతల సహకారంతో, దినదినాభివృద్ధి చెందుతూ గోశాల ఏర్పాటు చేసుకొని సుమారు 200కు పైగా గోవులు స్వామి సన్నిధిలో నిత్యం సేద తీరడం ఆ దైవ కృప ఏ అన్నారు. అదేవిధంగా స్వామి సన్నిధిలో ప్రతినిత్యం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా వృద్ధులకు ప్రతి సంవత్సరం ఉచిత వైద్య సేవలు కూడా చేపడుతున్నామన్నారు.ఈ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ కొడకొండ్ల శ్రీ రామ శరన్ శర్మ, ఆధ్వర్యంలో శైవాగమ ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ శాన గొండ శివ కిరణ్ శర్మ వేద విధులు నిర్వహణలో నియమ నిష్ఠలతో శాస్త్రోక్తంగా నిర్వహించబడనున్నాయన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమాలకు జిల్లా నలుమూలల నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా వేలాది మంది భక్తులు హాజరుకానున్న దృశ్య స్వామి సన్నిధిలో భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు . ప్రతి ఒక్క సాయిబాబా భక్తుడు స్వామి వారి వార్షికోత్సవాలను తిలకించి బాబా కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ, ప్రధాన కార్యదర్శి కోమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, తడక మల్ల శ్రీనివాస్ కుంభం పుల్లారెడ్డి ఆలయ పూజారులు వార్షికోత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో సంచలనం సృష్టించిన హత్య కేసులో 9మంది అరెస్ట్

### లిపదమూడు మందిపై కేసు నమోదు



కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించిన మానకొండూరు ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్‌లి

జనసముద్రం న్యూస్/కరీంనగర్ క్రైమ్: కరీంనగర్ జిల్లాలో సంచలనం సృష్టించిన హత్య కేసులో 9 మంది నిందితులను పోలీసులు అరెస్టుచేసి కేసు చేశారు... వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన గోపు ప్రశాంత్ రెడ్డి హత్య గత నెల 28 వ తేదీన జరిగిన విషయం విధితమే.దీనికి గల ముఖ్య కారణం వ్యక్తిగత కక్షలే అని విచారణలో తేలిందని కరీంనగర్ రూరల్ ఏసీపీ పి. వెంకటరమణ తెలిపారు. మృతుడి సోదరుడైన గోపు శ్యామ్ సుందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మానకొండూరు పోలీసులు విచారణ చేపట్టారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ కథనం ప్రకారం మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన మద్దెల వెంకటేష్ మరియు బండి సాయిలు అనే ఇరువురి మధ్య గత కొన్ని సంవత్సరాలుగా ఇంటి స్థల భూ వివాదం ఉండేదని , అట్టి విషయం లో పలుమార్లు వారివురికి పంచాయతీ జరిగిందని అయితే బండి సాయిలుకు మద్దతుగా గోపు ప్రశాంత్ రెడ్డి ఉండగా మద్దెల వెంకటేష్ కి మద్దతుగా హత్యలో ప్రధాన నిందితులైన నన్నవేనీ రమేష్, గాజు శంకర్ లు వున్నారని అప్పటినుండే వారి మధ్య విభేదాలు తలెత్తాయని అన్నారు. గతంలో జరిగిన ఇదే భూమి పంచాయితీలో గాజు శంకర్ , మృతుడు గోపు ప్రశాంత్ రెడ్డి ని కొట్టాడని దానితో వీరి మధ్య వివాదం మరింత ముదిరిందని తెలిపారు. దీనితో ఒకరినొకరు తిట్టుకోవడం, బెదిరింపులకు పాల్పడడంతో ప్రధాన నిందితుడు నన్నవేనీ రమేష్, గాజు శంకర్ లకు మరియు మృతుడికి మధ్య కక్ష పెంచుకున్నారని విచారణలో తేలిందన్నారు. ఈ విధంగా అడ్డుగా వున్న గోపు ప్రశాంత్ రెడ్డిని ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని లేని పక్షములో గోపు ప్రశాంత్ రెడ్డి నుండి రమేష్ మరియు అతని కుటుంబానికి ప్రాణ హాని ఉందని గ్రహించి, నిర్ణయించుకుని పథకం ప్రకారం ప్రధాన నిందితుడైన నన్నవేనీ రమేష్ తో పాటు అతని స్నేహితులు గాజు శంకర్, మద్దెల వెంకటేష్ మరికొంతమందైన రమేష్ అనుచరులతో గోపు ప్రశాంత్ రెడ్డిని చంపాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం గత నెల 28వ తేదీన పచ్చునూరు గ్రామములో వెతకగా ఉదయం 05.30 గంటలకు ఊటూర్ గ్రామంలో మృతుడు ఉన్నాడని అతని ఆచూకీ తెలుసుకుని అతడిని వెంబడించి కిరాతకంగా కొట్టి గర్రెపల్లి గ్రామ శివారులోని మానేరు వాగు సమీపంలో హత్య చేశారని అంగీకరించినట్లు తెలిపారని అన్నారు. 1. నన్నవేనీ రమేష్ మానకొండూర్ మండలం పచ్చునూరు ప్రస్తుతం రేకుర్తి. 2 సుల్తానాబాద్ కి చెందిన అంతడుపుల సాయి కృష్ణ ఏ ఎస్ కె భాయ్.3. తాండ్ర మహేష్ మానకొండూర్ మండలం లక్ష్మీపూర్.4. కూరాకుల అనిల్ మానకొండూర్ మండలం పచ్చునూరు.5. సర్దార్ కుల్దీప్ సింగ్ ఏ కార్తీక్ కరీంనగర్ కిసాన్ నగర్. 6. పొన్నాల మనోహర్ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం. 7. ఏరుకొండ మహేష్ హుజురాబాద్ మండలం ఇప్పలనర్సింగాపూర్ ప్రస్తుతం కరీంనగర్ లోని పద్మశాలి నగర్.8. కొమ్మడవేని హరీష్ కరీంనగర్ కోతిరాంపూర్ పోచమ్మవాడ.9. ఓడ్నలా యజ్ఞేశ్ గంగాధర మండలం పాతికుంటపల్లి. లను అల్గునూర్ క్రాస్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నామని మిగిలిన నలుగురు పరారీలో వున్నారని తెలిపారు.10. గాజు శంకర్ మానకొండూర్ మండలం పచునూరు. 11. సుకే ఉదయ్ కుమార్ ఏ చింటు మానకొండూరు. మండలం లక్ష్మీపూర్. 12. మద్దెల వెంకటేష్ మానకొండూర్ మండలం పచునూరు.13. నన్నవేనీ భాగ్యలక్ష్మిలు... హత్యలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్నారని, మృతుడి హత్యకు కారణమయ్యారని విచారణలో తేలిందని వీరిపై ఐపీఎస్ 147,148,364, 302,506,201, 212, 109, 120బి రెడ్ విత్ 149 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి ప్రస్తుతానికి మొదటి తొమ్మిది మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచి రిమాండ్ కు తరలించామని, మిగిలిన వారు పరారీలో వున్నారని రూరల్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. ఈ కేసులో విచారణ ఇంకా కొనసాగుతున్నదని, పూర్తి స్థాయిలో విచారణ జరిపి హత్యకు కారణమైన ఏ ఒక్కరిని వదిలి పెట్టబోమని ప్రతి ఒక్క నిందితుడికి శిక్ష పడేలా చర్యలు చేపడతామన్నారు. హత్యకు ఉపయోగించిన ఒక స్విఫ్ట్ కారు, ఒక బ్లాక్ కలర్ మాడిఫైడ్ జీప్ , రెండు టూ వీలర్లను , 06 స్మార్ట్ ఫోనులు , రెండు కత్తులను స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితులని గుర్తించి అరెస్ట్ చేసి రిమాండుకు తరలించుటకు కృషి చేసిన ఇన్స్పెక్టర్ మానకొండూరు మరియు సిబ్బందిని రూరల్ ఏసీపీ అభినందించారు.



## కుందూరు రఘు వీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు

### ఎం ఎ సిరాజ్ ఖాన్ టీ పీ పి సి, కో ఆర్డినేటర్ నల్గొండ పార్లమెంట్ .కొండ మల్లేపల్లి



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:5మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి మన ప్రియతమ నాయకుడు దేవరకొండ ముద్దు బిడ్డ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ నాయకత్వం దాదాపు 60.000 అరువై వేయిల మెజారిటీ రావటానికి కృషి చేసిన దేవరకొండ నియోజకవర్గం లోని అందరు నాయకులకు పేరు పేరున ,అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ,ప్రజా ప్రతి నిధులు లకు ,యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ పార్టీ అనుబంధ సంఘ నాయకులకు, నియోజకవర్గం లోని ఓటర్ మహాశయులకు , అందరికి హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలుపారు.



## రాష్ట్రంలో టిడిపి విజయ దుందుభి

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.5.పంచకర్ల మహేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ గుడివాడ రాష్ట్రంలో టిడిపి విజయ దుందుభి మోగించిన సందర్భంగా గుడివాడ నడిబొడ్డున టిడిపి నాయకులు పంచకర్ల మహేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పంచకర్ల మహేష్, దేవరపల్లి దిలీప్, నాని, సాయి, అన్వర్, ప్రతాప్, సుమన్, సుబ్రహ్మణ్యం, కళ్యాణ్, చిన్ని, పెద్ది కిషోర్, కౌశిక్ ,హేమంత్, మణికుమార్, సుమంత్ ,అజయ్, హరి పాల్గొన్నారు

## అనారోగ్యంతో అధ్యాపకుడి మృతి



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 5 జూన్ హుజురాబాద్ మండలం సింగపూర్ లోని వీయ స్ఆర్ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్న గాజుల రఘు క్యాన్సర్ వ్యాధితో గత రెండు నెలల క్రితం అనారోగ్యం బారిన పడి హైదరాబాదులోని బసవ తారకం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. మంగ ళవారం రాత్రి మృతి చెందాడు.గత పది సంవ త్సరాల నుండి హుజురాబాద్ లోని హైస్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలో ఆంగ్ల భాషను బోధిస్తు న్నాడు. రఘుకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.రఘు క్యాన్సర్ వ్యాధితో సరైన వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక అకస్మాత్తుగా చిన్న వయసులోనే మృతి చెందడం పలువురి మనసును కలచివేసింది.కాగా ఆయన మృతి పట్ల హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, యువజన సంఘం నాయకులు, వీ.యస్.ఆర్.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివియన్ హనుమకుమార్, అధ్యాపక బృందం, తదితరులు రఘు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## టిడిపి నేతలు సంబరాలు మండల ప్రజలందరికీ సేవకుడిగా పనిచేస్తా నరవ రమాకాంత్ రెడ్డి

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జనసేన బిజెపి కూటమిని ఆశీర్వదించి ఇచ్చిన తీర్పు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి అన్నారు. మంత్రాలయం నియోజవర్గంలో రాఘవేంద్ర రెడ్డి ఓటమి బాధాకరమైన, రాష్ట్రంలో కూటమి విజయం సాధించిందని అన్నారు. ముఖ్యంగా మండల ప్రజలు టిడిపికి 150 ఓట్ల మెజారిటీ ఇచ్చినందుకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిరుద్యోగ భృతి, ప్రతి విద్యార్థికి 15 వేలు, మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు ఏట 20000 ఆర్థిక సాయం, మహిళలకు ఆర్థిక చేయూత, మూడు ఉచిత సిలిండర్లు పథకాలు ప్రజలందరూ చేరవేసే విధంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బసల దొడ్డి ఈరన్న మాజీ, మాజీ సర్పంచ్ నరసన్న, మీసేవ ఆంజనేయులు, బొగుల తిక్కన్న, ఏసేపు,తలారి అంజి, బాషా, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సుధాకర్,సందీప్,కిరణ్ పాల్గొన్నారు.



## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆదాయ వివరాలు

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.05) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య ఖజానాకు బుధవారం సమకూరిన ఆదాయ వివరాలు ఆలయ ఈవో భాస్కరరావు వెల్లడించారు.బుధవారం భక్తుల సాధారణ రద్దీ కొనసాగింది.అందులో భాగంగా ప్రధాన బుకింగ్,ప్రత్యేక దర్శనాలు,ప్రసాద విక్రయాలు,స్వర్ణ పుష్పార్చన,కళ్యాణకట్ట,వ్రతాలు,యాద రుషి నిలయం,కారు పార్కింగ్,అన్నదాన విరాళాలు తదితర విభాగాల నుండి మొత్తం కలిపి రూ.27,46,342 ఆదాయం వచ్చిందన్నారు.

## చరిత్రలో అరుదైన ఘనత సాధించిన జనసేన

## ఎన్నికలలో పోటీ చేసిన అన్ని స్థానాలలో గెలిచి చరిత్ర సృష్టించిన వైనం



చిట్వేలి జనసముద్రం మే 5 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర రాజకీయాలలో సంచలనాలకు మారుపేరుగా తన సొంత నిధులను ప్రజల కోసం ఉపయోగించి దేశ చరిత్రలో ఏకైక నాయకుడిగా చరిత్ర సృష్టించిన పవన్ కళ్యాణ్ రాజకీయాలలోకి వచ్చి కేరాఫ్ అడ్రస్ లేని వాళ్ళ చేత అనేక మాటలు పడి నేడు ఆయన సాధించిన ఘనతను దేశమంతా ఎదురుచూస్తుంది ఎన్ని అవమానాలు పడిన కేవలం ప్రజల కోసం మాత్రమే నేను పడ్డానని తనకు డబ్బు సంపాదించడానికి అనేక మార్గాలు ఉన్నాయని సినీ ఫీల్డ్ లో తన స్థానం ప్రజలకు తెలుసునని అయినా అంతటి స్థానాన్ని వదులుకొని ప్రజల కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఆయన అనేకసార్లు సమావేశాలలో తెలియజేశారు తను ఓడిపోయినప్పుడు అనేకమంది అనేక రకాలుగా విమర్శలు చేశారని వాటన్నింటికీ కూడా తను కష్టపడడం ద్వారా మాత్రమే తెలియజేయాలని సంకల్పించి తను ప్రజల కోసం పూర్తిగా దృష్టి పెట్టి కష్ట పడ్డాడని ఆంధ్రప్రదేశ్ ప్రజలు మంచితనానికి మారుపేరని వారిచ్చిన తీర్పు అత్యాద్భుతంగా ఉండడం గర్వంగా ఉందని ఆయన తెలియజేశారనిచిట్వేలి మండల జనసేన నాయకులు తెలియజేశారు తను ఓటమిని సంతోషంగా స్వీకరిస్తానని ఓటమి వచ్చినప్పుడు కుంగిపోవడం గెలుపు వచ్చినప్పుడు పొంగిపోవడం తనకు తెలియదని ఆయన అనేక సమావేశాల్లో తెలియజేయడం జరిగింది అంతటి గొప్ప లక్షణాలు ఉన్న ఏకైక నాయకుడు దేశ చరిత్రలో ఒక పవన్ కళ్యాణ్ మాత్రమేనని జనసేన కార్యకర్తలు తెలియజేస్తున్నారు నేడు తను పోటీ చేసిన అన్ని స్థానాలలో గెలిచిన ఏకైక పార్టీ దేశ చరిత్రలో ఒక జనసేన మాత్రమే ఉంటుందని ఇది అరుదైన ఘనతని జనసేన పార్టీ కార్యకర్తలు ఆనందానికి అవధులు లేవని వారు తెలియజేయడం జరిగింది తనకు పదవులు శాశ్వతం కాదని అవసరం లేదని సంకల్పించి కష్టాలలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జైల్లోనే మద్దతు ప్రకటించి సంచలనాలకు మారుపేరు అయ్యాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మాత్రమే తనకు ముఖ్యమని కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక సహకారాలు అవసరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కావాలని తెలుగుదేశం పార్టీని బిజెపి పార్టీని కలిసి కూటమిగా ఏర్పాటు చేయడంలో పవన్ కళ్యాణ్ పాత్ర ముఖ్యమైన పాత్రను పోషిస్తుందని సాటి జనసేన కార్యకర్తగా ఇది తనకు గర్వంగా ఉందని తెలియజేయడం జరిగింది ఇంతటి ఘన విజయానికి ప్రత్యక్షంగానో ప్రోత్సంగానో తమ నాయకుడు పవన్ కళ్యాణ్ కారణమయ్యాడని ఆయనకు తగిన గౌరవం ఇవ్వవలసిన అవసరం తెలుగుదేశం పార్టీకి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ప్రజా ఆకర్షణ గల నాయకుడు పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తి సపోర్టు తెలుగుదేశం పార్టీకి ఉండడం వల్ల సాధ్యమైంది అనే విషయాన్ని మర్చిపోకూడదని జనసేన కార్యకర్తల అభిప్రాయం అని జనసేన నాయకులు తెలియజేశారు తెలుగుదేశం పార్టీ వారు గుర్తుంచుకోవలసిన విషయం ఇక్కడ ఓటింగ్ పర్సంటేజ్ కేవలం 8% మాత్రమే వైసిపికి టిడిపికి తేడా ఉంది ఆ ఎనిమిది పర్సంటేజ్ ఓటర్లు ఖచ్చితంగా జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు సహకరించడం వలన ఇది సాధ్యమైందని సాటి జనసేన కార్యకర్త అభిప్రాయము

## మనుషులు యొక్క నాడిని..?? పసికట్టగలిగిన ఒకే ఒక వ్యక్తి.. "కొండేటి కిరణ్" (k k survey)

### రాయలసీమ నెల్లూరు వాసి కావడం, మన ఆంధ్ర రాష్ట్ర అదృష్టం



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 5 జనసముద్రం న్యూస్పేరు: కొండేటి కిరణ్ఊరు: నెల్లూరు సంస్థ: నేషనల్ సర్వే సంస్థలు కూడా పట్టని జనం నాడి, అభిప్రాయాన్ని ఎగ్జాట్ నంబర్స్ తో ఇవ్వడం మామూలు విషయం కాదు. ఎక్సిట్ పోల్ కాస్త ఎగ్జాక్ట్ పోల్ అయ్యింది సర్వే విషయంలో 2024 ఎలక్షన్ హీరో మనసుల హృదయాల్లో ఉన్నటువంటి జవాబును పట్టిన ఏకైక వ్యక్తి మన ఆంధ్ర రాష్ట్ర ఎలక్షన్ పోల్స్ 100/100 చెప్పడం..!!విశ్లేషకులు కూడా అంతుచిక్కని విషయాన్ని వాళ్ళ హృదయాల్లో ఉన్నటువంటి వాళ్ళ అభిమానాన్ని చెప్పగలిగిన ఏకైక వ్యక్తి మన కొండేటి కిరణ్ నీకు రాజకీయ విశ్లేషకులు తరపున రాజకీయ నాయకులు తరఫున మరియు ప్రత్యేకంగా రైల్వే కోడూర్ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి వారు రైల్వే కోడూర్ జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ప్రత్యేక ధన్యవాదాలు తొ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు అంతేకాక అన్నమయ్య జిల్లా జన సముద్రం ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ముప్పాల శంకర్ రాజు హృదయపూర్వక ధన్యవాదాలు తెలపడం జరుగుతున్నది థాంక్యూ బాసు...!!



# పిన్నెల్లిపై పోలీసుల నిఘా

జనసముద్రంన్యూస్, జూన్ 5, పల్నాడు జిల్లా, మాచర్ల, నర్సరావుపేట. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై పోలీసులు నిఘా పెట్టారు. ఎస్పీ ఆదేశాలతో ఇంటి చుట్టూ మఫ్టీలో పహారా కాస్తున్నారు. కోర్టు ఆదేశాల ప్రకారం పిన్నెల్లి ని రేపు అదుపులోకి తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం పిన్నెల్లి నరసరావుపేటలోని అనిల్ కుమార్ యాదవ్ నివాసంలో ఉన్నారు.

# ఘోరంగా ఓడిపోయిన వైసీపీ పార్టీకి...?? జగనన్న వదిలిన బాణమా..? ఊహించిన పరిణామమా

### ఆశలు పెట్టుకున్న ఎస్సీ, ముస్లిం సామాజిక ఓట్లకు గండి కొట్టింది ఎవరు..?

### ప్రజలకు మసిపూసిన యాలక్కాయను చూపించి..?? లోపల ఉన్న గుజ్జును తినేయడమా...?

### నమ్ముకున్న సలహాదారుడు ధనుంజయ రెడ్డి...?? సజ్జల రామకృష్ణారెడ్డి?



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 5 జనసముద్రం న్యూస్ అప్పుడు అన్న వదిలిన బాణం. ఇప్పుడు అన్నకే గుచ్చుకున్న బాణం. కనిపించిన శత్రువు, కనిపించకుండా చేసిన గాయం వైసీపీని సలుపుతోంది. జగన్ ఓటమిలో చెల్లి షర్మిల పాత్ర ఎంత? కాంగ్రెస్‌ని గెలిపించలేకపోయినా...!, వైసీపీని ఓడించడంలో షర్మిల కీలక పాత్ర పోషించారా? ఆమె ఒకప్పుడు అన్న వదిలిన బాణం... 2014లో జగన్ కోసం, వైసీపీ కోసం.వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారు..! షర్మిల... ఆ తర్వాత 2019లో కూడా అన్న కోసం మరోసారి కొంగు బిగించి ఎన్నికల రణరంగంలోకి దూకారు. ఆ తర్వాత జగన్‌తో షర్మిలకు గ్యాప్ వచ్చింది. ఇద్దరి దారులు వేరయ్యాయి. రాజకీయ లక్ష్యాలు, గమ్యాల్లో కూడా తేడా వచ్చింది. ఆ తర్వాత తెలంగాణలో వైఎస్సార్‌టీపీ అనే పార్టీ పెట్టిన షర్మిలమరోసారి పాదయాత్ర చేశారు. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కంటే కొద్దిగా ముందుగానే అక్కడ దుకాణం కట్టేశారు షర్మిల... కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు. ఆ తర్వాత ఏపీ పీసీసీ చీఫ్‌గా పగ్గాలు చేపట్టిన షర్మిలఏకంగా అన్న జగన్ పైనే విమర్శల బాణాలు సంధించడం మొదలుపెట్టారు. జగన్‌కు కంట్లో నలుసుగా మారారు. ఇంటి వ్యక్తి శత్రువుగా మారితేఆ బాధలు ఇంతింత కాదయా.... అనే లెవెల్లో జగన్‌ను ఇబ్బందులు పెట్టారు. అన్న వదిలిన బాణంచివరకు అన్నకే గుచ్చుకుంది. ఏపీలో కాంగ్రెస్‌కు 2 శాతం కంటే కాస్త తక్కువగా ఓట్లు వచ్చినా, చాలా చోట్ల వైసీపీని ఇబ్బంది పెట్టగలిగారు షర్మిల. మరీ ముఖ్యంగా ఎస్సీలు, ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉండే చోట్ల షర్మిల ఫ్యాక్టర్ పని చేసిందని చెబుతున్నారు. గుంటూరు ఈస్ట్ లాంటి చోట్ల కాంగ్రెస్‌కు మైనారిటీల ఓట్లు బాగానే పడ్డాయనే అంచనా ఉంది. ఇక రాయలసీమలో మరీ ముఖ్యంగా కడపలో పులివెందులలో షర్మిల వల్ల వైసీపీ బాగా నష్టపోయిందనేది విశ్లేషకుల అంచనా. కాంగ్రెస్‌ని గెలిపించలేకపోయినా, వైసీపీ ఓటమికి షర్మిల కూడా ఓ కారణం అయ్యారని నిపుణులు చెబుతున్నారు... ఇంటిని గెలిసి రచ్చ గెలసాలి అన్నారు పెద్దలు అంటున్న విశ్లేషకులు వైయస్ వివేకానంద రెడ్డి దారుణ హత్య వల్ల... మీ సొంత చెల్లెలు వైఎస్ సునీత రెడ్డి పడుతున్న బాధలు...!! చెడుదారులు ఎప్పటికైనా మనకు శత్రువులు రెడ్డి... మంచి దారులు మనకి ఎప్పటికైనా ప్రాణమిత్రులు రెడ్డి... తెలుసుకోవాలి జగన్మోహన్ రెడ్డి...

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ఓటమి.. జగన్ నిరంకుశ పాలనకు, ప్రజలు ఇచ్చిన తీర్పు..! నిన్నటి ఫలితాలు

### తండ్రి తరువాత తండ్రిని..! అతి కిరాతకంగా చంపిన వ్యక్తులను ప్రక్కన పెట్టుకుని తిరగటం ఏంటన్న

### నీవు, మీ పార్టీ వాళ్లు చేసిన తప్పులకి....?? నీ తండ్రి విగ్రహాలు కూల్చితూ ఉంటే ప్రశ్నించే దిక్కులేరు రెడ్డి




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 5 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో కోడూరు పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సి పి ఐ ఆఫీస్ నందు ఈరోజు ఉదయం 10 గంటలకు డి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశానికి ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ తుమ్మల రాధాకృష్ణ . సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హాజరు కావడం జరిగినది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో వైసిపి ఓటమి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ, దౌర్జన్యం,అరాచక పాలనకు ప్రజలిచ్చిన ఎన్నికల తీర్పు అని అన్నారుఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చేదు పరాభవం ఎదురైంది. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ, అరాచక,దౌర్జన్య పాలన వల్లే వైసీపీకి పరాభవం ఎదురైందని. గడిచిన ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి చేసిన కక్ష సాధింపు రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పుగా పరిగణిస్తున్నాం. ప్రజా సమయంలో ప్రజా ఉద్యమాలను జగన్ తన అధికార బలంతో పోలీసు రాజ్యం నడిపించారు. అధికారం ఉంది కదా... అని ప్రతిపక్ష నేతలపై వేధింపులు, బెదిరింపులు, అక్రమ అరెస్టులు చేశారు. అమరావతి రాజధానిని నిర్వీర్యం చేసేలా మూడు ముక్కలాట ఆడారు. దాదాపు 10 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించారు. వ్యవసాయ, సాగునీటి, పారిశ్రామిక రంగాల అభివృద్ధిని ఊసే లేదు. ఉన్న వాటిని అమ్ముకోవడానికి సమయం సరిపోతుంది,విద్యుత్ చార్జీలు, చెత్త పై పన్నుతో సహా అన్ని రకాల పన్నులను విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపారు. భూములను, మైనింగులను, ఇసుకను మాఫియాలతో పాటు మద్యాన్ని ఏరులై పారించారు.. అభివృద్ధి అనే మాటను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ మాటే లేకుండా చేసింది. 5 ఏళ్లపాటు నియంతృత్వ, నిరంకుశ, అరాచక పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డిని వారి యొక్క ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు తిరస్కరించారు. ఫలితంగా జగన్ సర్కార్ ఓటమి బాట పట్టిందని తెలియజేశారు.





## ముటుకూరు యంపీపి పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### పాల్గొన్న డిఎస్పీ రామకృష్ణ చారి, సిఐ సుబ్బారావు మరియు అధ్యాపకులు

జనసముద్రంన్యూస్, జూన్ 5 , పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం , దుర్గి మండలం మండలంలోని ముటుకూరు గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా లోని గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ముటుకూరు విద్యార్థి జి.సాయి సిద్ధిక్, పాఠశాల అధ్యాపకులు శ్రీనివాస్, జి.మల్లిఖార్జున (భవిత పాఠశాల) మరియు డిఎస్పీ రామకృష్ణ చారి , సిఐ సుబ్బారావు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా వారు పర్యావరణ ప్రేమి కులందరకీ "ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేశారు.

## అదృష్టం కలిసి వస్తే నడిచి వచ్చే కొడుకు పుడతాడట... అన్నట్లుంది జనసేన పార్టీకి.




జనసేనకు మరో గుడ్ న్యూస్.అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 5 జనసముద్రం న్యూస్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన జనసేనకు మరో గుడ్ న్యూస్.ఈ ఫలితాలతో 'గాజు గ్లాసు' గుర్తును ఆ పార్టీకి ఈసీ శాశ్వతంగా కేటాయించనుంది. పర్మినెంట్ గుర్తు రావాలంటే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో 6% చొప్పున ఓట్లు రావాలి. కనీసం 2 ఎమ్మెల్యే ఒక ఎంపీ సీటు గెలవాలి. ఈ ఎన్నికల్లో జేఎస్పి 2 ఎమ్మెల్యే 2 ఎంపీ స్థానాలు దక్కించుకోవడంతో సింబల్ టెన్షన్ తీరిపోయింది. త్వరలోనే ఈసీ అధికారికంగా జనసేన పార్టీకి గ్లాస్ గుర్తు ఇవ్వనుంది...




## ఏలూరు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి. జిల్లా ఎస్పీ వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్.జూన్.5అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను అభినందించిన జిల్లా ఎస్పీ గారుఎస్ఐ.అర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి ఐపీఎస్ గారు అభినందించారు.పోలీస్ సిబ్బంది వారికి కేటాయించిన విధులపట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ, సమయస్ఫూర్తిగా వారి విధులు నిర్వహించడం వల్లనే జిల్లా వ్యాప్తంగా ఏటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించగలిగామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు తమ వంతు బాధ్యతగా పోలీస్ శాఖకు సహకరించిన, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రజలకు ఎస్పీ గారు కృతజ్ఞతలు తెలియ చేసినారు

# భారీ మెజారిటీతో మాచర్ల టీడీపీకి పూర్వ వైభవం

### టీడీపీ గెలుపుతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం

### పిన్నెల్లి కోటను బద్దలు కొట్టిన జూలకంటి బ్రహ్మారెడ్డి



జనసముద్రంన్యూస్, జూన్ 5, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, వెల్దుర్తి.పౌరుషానికి ప్రతీక పల్నాటి సీమ మాచర్ల నియోజకవర్గం గతంలో టీడీపీకి కంచుకోటగా ఉండేది. అలాంటి కంచుకోట 2004 నుంచి 2024 వరకు సుమారు 20 సంవత్సరాలు ఇక్కడ టీడీపీ అభ్యర్థి ఓటమిపాలు అవుతూ పిన్నెల్లి కుటుంబికులే ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నారు. 2004లో పిన్నెల్లి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. ఆ తరువాత 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధించారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఉపఎన్నికలు వచ్చాయి. ఉపఎన్నికలు తరువాత జరిగిన ఎన్నికలలో పిన్నెల్లి కుటుంబీకులే మాచర్లలో రాజ్యం ఏలుతున్నారు. ఈసారి ఎన్నికలలో మాచర్ల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జిగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని చంద్రబాబు నియమించడంతో ఆ పార్టీ కార్యకర్తలలో నూతన ఉత్సాహం వచ్చింది. బ్రహ్మారెడ్డి కుటుంబం కూడా రాజకీయ కుటుంబం కావడంతో కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు బ్రహ్మారెడ్డి వైపే మొగ్గు చూపారు. ఎన్నికల ఫలితాల్లో సరికొత్త రికార్డు సృష్టించారు జూలకంటి బ్రహ్మారెడ్డి. గత మెజారిటీ కంటే ఎక్కువగా 33,318 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

# రాజంపేటలో టిడిపి ఓటమి బాధాకరం

### ఓడినా... సుగువాసి బాలసుబ్రమణ్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటాడు - కార్యకర్తలు అధైర్య పడవద్దు.

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు వారు







అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 5 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం రాజంపేట పట్టణంలో తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు వారు మాట్లాడుతూరాష్ట్రమంతా కూటమి గాలి వీచిన ప్పటికీ రాజంపేటలో కూటమి టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఓడిపోవడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు తెలిపారు., 05-06-2024వ తేదీ బుధవారం నాడు రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ కు విచ్చేసిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కూటమిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు వారి అభిమానులు ఆయన్ను కలిసి రాష్ట్రంలో కూటమి అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలో శాలువాలతో సత్కరించి, ఆయకు తినిపించారు స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు వారు మాట్లాడుతూ కూటమి పార్టీలోని నాయకులు, కార్యకర్తలు ఎవ్వరూ కూడా అధైర్య పడవద్దని సుగువాసి ఓడినా కూడా రాజంపేట లోనే ఉండి కార్యకర్తలకు, నాయకులకు అన్నివేళలా అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. ఏదైనా పనులు పడితే వెంటనే సుగవాసిని కలిస్తే ఆయన స్పందించి పరిష్కరిస్తారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి పార్టీలలోని నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో రికార్డు మెజారిటీతో విజయం సాధించిన వెనిగండ్ల రాముకు అభినందనల వెల్లువ



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.5.53వేలకు పైగా మెజారిటీతో గెలిపించిన గుడివాడ ప్రజలకు ధన్యవాదాలు: వెనిగండ్ల రాముప్రజల అభిమానాన్ని మరింత పెంచుకునేలా – గుడివాడ అభివృద్ధికి కృషి చేస్తానుప్రజా వేదిక,టిడిపి కార్యాలయానికి వేలాదిగా వచ్చిన ప్రజానీకం , కూటమి పార్టీల శ్రేణులు. జిందాబాద్ వెనిగండ్ల రాము నినాదాలతో మార్మోగిన కార్యాలయ పరిసరాలు. పుష్పగుచ్చాలు, శాలువాలు, గజమాలలతో రాముకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజానీకం.జ్ఞాపికలతో అభినందనలు తెలియ చేసిన పలు ప్రభుత్వ శాఖల అధికారులు, గుడివాడ పట్టణ ప్రముఖులు.ప్రజల అభిమానం, టిడిపి శ్రేణుల ఆత్మీయతతో తడిసి ముద్దయిన వేద ఆశీర్వచనాలు అందజేసిన శ్రీ కొండాలమ్మ దేవస్థానం మరియు వివిధ దేవస్థానాల అర్చక బృందాలు.గుడివాడ పట్టణం నుంచే కాక వివిధ గ్రామాల నుండి వేలాదిగా టిడిపి కార్యాలయానికి చేరుకున్న ప్రజానీకం.వెనిగండ్ల రాము పాయింట్స్చరిత్ర చూడనటువంటి మెజారిటీతో ప్రజలు గెలిపించిన తీరుతో చాలా మంది మూరు?ల కళ్ళు తెచ్చుకున్నాయి.అబిమానిస్తే 20ఏళ్లు నెత్తిన పెట్టుకున్న ప్రజలు.... అసహ్యించుకుంటే ఎలా అసహ్యించుకుని తొక్కేస్తారు నిన్నటిది ఫలితాలతో తెలిసింది.ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నుంచి... గుడివాడలో జవాబుదారి పాలనను ప్రజలకు అందిస్తాను.ఉప్పెనలా ప్రజలు టిడిపి జానసేనా కూటమికి ఓటు ఓటు వేశారు6నెలలుగా పర్యటిస్తూ ప్రతి ఇంటి కష్టం తెలుసుకున్నాను.....ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తాను. గుడివాడ అభివృద్ధికి చేతనైన కృషి చేస్తాను.ప్రతి ఇంటికి త్రాగు నీరు, రోడ్లు,యువతకు ఉద్యోగాలు కల్పనకు ప్రాధాన్యతను ఇస్తాను.ప్రతి వార్డు,ప్రతి గ్రామంలో ఏకపక్షంగా ప్రజలు మద్దతు తెలపడంతో నాలో బాధ్యత పెరిగింది.గుడివాడ ప్రజల అభిమానాన్ని మరింత పెంచుకునేలా నా పాలన ఉంటుంది.రాబోవు 5ఏళ్లలో 25ఏళ్ల అభివృద్ధి చేసి చూపిస్తాను.మన గుడివను అందరం కలిసి అభివృద్ధి చేసుకుందాం.ఎన్నికల ఫలితాలు చూసి నేను అమెరికా వెళ్ళిపోతానని మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని అన్నాడు..... కౌంటింగ్ జరుగుతుండగానే 10.30కు కౌంటింగ్ కేంద్రం నుండి వెళ్ళిపోయాడుకనీసం కౌంటింగ్ ప్రక్రియ సగం వరకు కూడా ఉండకుండా వెళ్లిపోయిన మాజీ ఎమ్మెల్యే ఎంత బుద్ధి తక్కువ వాడు అందరికీ తెలుస్తుంది. ఎమ్మెల్యే నాని స్వార్థానికి చాలామంది బలి అయ్యారు.... కొందరు బయటకు వచ్చేసి ప్రజల పక్షాన నిలబడ్డారు.వైసిపి కార్యకర్తలు కూడా గుడివాడలో జరిగే అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చు.గుడివాడ ప్రజలు రికార్డు మెజార్టీతో టిడిపిను గెలిపించి భువనేశ్వరమ్మకు బహుమతిగా ఇవ్వడం సంతోషంగా ఉంది.కండ కావడంతో రెచ్చిపోయిన వ్యక్తులకు లోకేష్ తగిన సమాధానం చెబుతాడు..... ఏ కలుగులో దాక్కున్న వారి లెక్కలు తెలుస్తాం.వంద శాతం స్ట్రైక్ రేట్ ఉన్న తొలి పార్టీ జానసేన.పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో ప్రజలు మాకు మద్దతుగా నిలిచారు.జనసేన శ్రేణులను గుండెల్లో పెట్టుకుంటాం.రాముకు శుభాకాంక్షలు చెప్పిన వారిలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు,గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గొర్జీ సత్యనారాయణ,గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి,టిడిపి, జనసేనా,బిజెపి నాయకులు,గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన పార్టీల ముఖ్య నాయకులు,తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ-జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,అభిమానులు ఉన్నారు.

# పచ్చని మొక్కలు ప్రకృతిరక్షణ కవచం: డివై ఈవో ఏ.రవిప్రకాష్ వెల్లడి



జనసంద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌనరిపోర్టర్ జూన్ 5. 5. 6. 2024న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మేతర అజయ్ బాబు అధ్యక్షతన ఏలూరు PDBT హై స్కూలు మరియు జూనియర్ కాలేజ్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటడం కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంనకు అతిధులుగా డివై ఇఓ ఏ. రవి ప్రకాష్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు, జీవనశైలికి ప్రాణాధారం గాలి, నీరు వీటికి ప్రమాదం పర్యావరణ, కాలుష్యం వల్ల వీటిని కాపాడాలంటే మొక్కలను నాటాలి. ప్రభుత్వాలకు తోడు కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు, సామానులు పర్యావరణాన్ని పరిరక్షించడం తమ వంతు కృషి చేయాలని అన్నారు. మానవత మండల చైర్ పర్సన్ అడుసుమిల్లి నిర్మల మాట్లాడుతూ మానవాళి మనుగడకు చెట్లు ఉంటే ప్రాణవాయువు, చెట్లతోనే వర్షాలు లేకుంటే అంత దుర్భిక్షనే , భూతాపాన్ని తగ్గిద్దం, పుడమి తల్లిని కాపాడుదాం .చెయ్యి చెయ్యి కలుపుదాం మొక్కలు నాటడం మన అందరి సామాజిక బాధ్యత అన్నారు. ప్రిన్సిపాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ పర్యావరణ అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి విద్యాలయాల్లో విద్యార్థులకు అవగాహన పెంచడానికి అందరూ కృషి చేయాలని అన్నారు. హెచ్ఎం ప్రేమ్ చంద్ మాట్లాడుతూ పచ్చని మొక్కలు ప్రకృతి పర్యావరణాన్ని రక్షించే కవచాలని వీటిని కాపాడుకోవడం మన బాధ్యత అని అన్నారు .ఈ కార్యక్రమంలో సేవకులు అల్లం వెంకట సుబ్బారావు అనారోగ్యానికి గురి అయినందుకు వైద్య ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగినది. విద్యార్థికి సైకిల్ అందించినారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ, మోహిని, కస్తూరి భాయ్, పద్మజ, విష్ణు, సత్యవాణి, పిటి రమేష్ మాస్టర్, విజయ్, హనుమంతు, ఆనంద్, కాలేజీ, హై స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లాలో చుక్కలు చూపిస్తున్న కూరగాయ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు

జనసముద్రంన్యూస్, జూన్ 5, పల్నాడు జిల్లా. పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉన్న క్రమంలో కూరగాయ ధరలు మరియు నిత్యావసర వస్తువులు సామాన్యుడికి అందకుండా పోయాయి. ముఖ్యంగా కూరగాయల ధరలు టమోటా, దోసకాయ,మునక్కాయ, బెండకాయ, వంకాయ, కాకరకాయ అక్షరాల 80 నుండి 100 రూపాయలు వ్యాపారస్తులు అమ్ముతున్నారు. ఇక నిత్యావసర వస్తువులు అయితే ఉన్న రేట్లకు మరో కొంత జోడించి మరీ వ్యాపారస్తులు వ్యాపారం చేస్తున్నారు. ఉదయం వేళలో టిఫిన్ చేద్దామన్నా, టీ తాగుదామన్నా కూడా అవకాశం లేకుండా పోయింది. ప్రజలకు ఉదయం, సాయంత్రం వేళల్లో కొంత వెసులుబాటు అయినా ఇవ్వాలని, 24 గం టలు 144 సెక్షన్ అమల్లో ఉంటే ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటుందని కావున కొంత వెసులుబాటు ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### ఉపాధిహామీ కింద 4,500 ఎకరాల్లో పండ్లతోటల పెంపకం

### కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జూన్ 5 ఏలూరు,జూన్5: ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్ ఆవరణలో బుధవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణలో ఎంతగానో దోహదపడే మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం కింద (యంజిఎన్ఆర్ఈజిఎస్) డ్వామా ఆధ్వర్యంలో 4,500 ఎకరాల్లో పండ్ల మొక్కలు పెంచాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా 3 వేల ఎకరాలను గుర్తించి అంచనాలు తయారు చేశారన్నారు. ప్రహరిగోడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, సంస్థల్లో పండ్ల మొక్కలు పెంపకానికి ప్రతి మండలంలో విద్యాసంస్థలు గుర్తించి అంచనాలు తయారుచేయడం జరిగిందన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా పంచాయితీ, ప్రభుత్వ భూముల్లో మొక్కలు పెంపకానికి 45 ఎకరాలు గుర్తించామన్నారు. రోడ్ల వెంబడి, కాల్వగట్ల వెంబడి 75 కి.మీ మేర మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకున్నామన్నారు. పాడి పశువులు కలిగిన రైతులకు గడ్డిపెంపకానికి 225 ఎకరాలు గుర్తించామన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి ఎ. రాము, కలెక్టరేట్ ఎవో కె. కాశీవిశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓట్లలెక్కింపు పూర్తి

## సహకరించిన అందరికి ధన్యవాదములు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 5ఏలూరు,జూన్,5:జిల్లాలో ఓట్లలెక్కింపు ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ధన్యవాదములు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్న రిటర్నింగ్ అధికారులు,ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తూ వారి విధులు సక్రమంగా నిర్వహించారన్నారు. అదే విధంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ఎన్నికల అబ్జర్వర్లకు ఆయన ధన్యవాదములు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, ఇతర పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. అదే విధంగా ఓట్లలెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ నుంచి ఎన్నికలు ముగిసే వరకు ప్రతి దశలోను ఆయా అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించారని కలెక్టర్ కొనియాడారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని విధాలా సహకరించిన జిల్లా ప్రజలకు, రెవిన్యూ శాఖాధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, ఎఆర్ఓలు, సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, ఇ ఆర్ వో లు,అన్ని రకాల నిఘా స్వాడ్లు, సెక్టార్ అధికారులు,జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి అన్ని శాఖల అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, యంపిడివోలు, తదితరులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.




## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి. కె. అల్తాప్

జన సముద్రం న్యూస్,05 జూన్,అనంతపురం.అనంతపురముబీ నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉచితంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు కె . అల్తాప్ గారు ప్రారంభిస్తూ ప్రజలకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం లోపించడం వలన తీవ్రమైనటువంటి అనర్థాలు చోటుచేసుకున్నాయనీ, సకాలంలో వర్షాలు కురవక, పంటలు పండక ,ఎండ తీవ్రత పెరిగి వడదెబ్బతో ప్రజలు ప్రాణాలకు కోల్పోతున్నారని తెలిపారు .ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం ఒక మొక్క నైనా నాటాలని చెట్లు విపరీతంగా పెరగడం వలన పర్యావరణాన్ని కాలుష్యం నుంచి రక్షించుకోవచ్చని చెట్లు నాటడం మన బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మొక్కలను ఉచితంగా ఇచ్చిన దాత హనుమంతప్ప గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ,కోశాధికారి యం. సాంబశివుడు ,టీవీ రెడ్డి .జిల్లా నాయకులు సుబ్బరాయుడు, బాలకృష్ణ ,ప్రేమ్ కుమార్ ,చాంద్ బాషా ,టీ.యన్ రసూల్,రవి తదితరులు పాల్గొన్నారు